ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 12.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బ్రిక్స్ 18వ శిఖరాగ్ర సమావేశం ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభమవుతుంది.

2. ప్రపంచ వాణిజ్యానికి సురక్షితమైన సముద్ర మార్గాలు, నావికుల భద్రత ఎంతో ముఖ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

3. పట్టణ ప్రాంతాల్లో అందరికీ ఇల్లు లక్ష్యంతో ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0 కింద ప్రభుత్వం 18 లక్షల 77 వేల ఇళ్లను ఆమోదించింది.

4. చైనాలో ఈరోజు జరిగే హాకీ జూనియర్ ఆసియా కప్ తొలి సెమీఫైనల్‌లో భారత మహిళల జట్టు దక్షిణ కొరియాతో తలపడుతుంది.

---------------------------------

**BRICS**

బ్రిక్స్ 18వ శిఖరాగ్ర సమావేశం ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభమవుతుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో బ్రెజిల్, చైనా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, భారత్, ఇరాన్, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సహా పదకొండు ప్రధాన వర్ధమాన మరియు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు ఏకతాటిపైకి రానున్నాయి. ఈ సమావేశంలో ప్రపంచ పాలన, బహుపక్షవాదం, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, ఆహార, ఇంధన భద్రత, ఆరోగ్య సంరక్షణ, విపత్తు వంటి ముఖ్యమైన అంశాలపై బ్రిక్స్ సభ్య దేశాల

నాయకులు చర్చించనున్నారు. ఈ శిఖరాగ్ర సమావేశం స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, స్థిరత్వం కోసం నిర్మాణం అనే ఇతివృత్తంతో జరుగుతోంది.

ఈ ప్రతిష్టాత్మక శిఖరాగ్ర సమావేశంలో పలువురు ప్రపంచ అగ్రనేతలు పాల్గొననున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో పాటు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫత్తా ఎల్-సిసి, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ తదితరులు పాల్గొననున్నారు. ఈ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ప్రధాన మంత్రి ఈరోజు BRICS నాయకులతో వరుస ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ ఖాలిద్ బిన్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్, ఇథియోపియా ప్రధాన మంత్రి అబియ్ అహ్మద్ అలీ, మలేషియా ప్రధాన మంత్రి అన్వర్ ఇబ్రహీం, వియత్నాం ప్రధాన మంత్రి లె మిన్ హుంగ్ లతో సమావేశం కానున్నారు.

**NSD**

---------------------------

**BRICS BUSINESS FORUM-LEADERS SESSION**

ప్రపంచ వాణిజ్యానికి సురక్షితమైన సముద్ర మార్గాలు, నావికుల భద్రత ఎంతో అవసరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. వాణిజ్య అడ్డంకులను తొలగించి, వ్యాపార అవకాశాలను విస్తరించేందుకు బ్రిక్స్ దేశాలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్ నేతల సదస్సులో ప్రధానమంత్రి మాట్లాడుతూ....

**S/B PM MODI - SECURE SEA**

భారత్ నేడు వృద్ధికి, స్థిరత్వానికి నమ్మకమైన వనరుగా నిలుస్తోందని చెప్పారు. మేక్ ఇన్ ఇండియా, ఇన్నోవేట్ విత్ ఇండియా, స్కేల్ ఫర్ ది వరల్డ్ నినాదాలను పునరుద్ఘాటించారు. 2014 నుండి భారత్ దాదాపు 40 దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుందని గుర్తుచేశారు.

**S/B PM MODI**

బ్రిక్స్ ఇంక్యుబేటర్ నెట్‌వర్క్, ఎంఎస్‌ఎంఈ పోర్టల్, స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్ వంటి కార్యక్రమాల ద్వారా స్టార్టప్‌లు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను మార్కెట్లతో అనుసంధానించాలని మోదీ కోరారు. బ్రిక్స్ దేశాలు ప్రపంచ జనాభాలో 50 శాతం, జీడీపీలో 40 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 25 శాతానికి పైగా ప్రాతినిధ్యం వహిస్తున్నాయని తెలిపారు. 2006లో 4 దేశాలతో ప్రారంభమైన ఈ కూటమి, నేడు 21 దేశాలతో విస్తరించిందని హర్షం వ్యక్తం చేశారు.

ఈ సదస్సులో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో ప్రపంచ జీడీపీలో 40 శాతానికి పైగా బ్రిక్స్ దేశాల ద్వారానే ఉత్పత్తి అయిందని చెప్పారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ మాట్లాడుతూ.. సభ్య దేశాల మధ్య వాణిజ్యంలో జాతీయ కరెన్సీల వాడకాన్ని విస్తరించాలని సూచించారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా మాట్లాడుతూ.. తయారీ, సాంకేతికతలో గ్లోబల్ సౌత్ నాయకత్వం వహించాలని కోరుతూ ఏకపక్ష ఆంక్షలపై ఆందోళన వ్యక్తం చేశారు.

అలాగే, కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ మాట్లాడుతూ.. భారత్ అధ్యక్షతన బ్రిక్స్ సమతుల్యమైన వాణిజ్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తోందని, ఈ సహకారం రైతులు, మహిళా పారిశ్రామికవేత్తలు యువతకు ప్రయోజనకరంగా ఉంటుందని వెల్లడించారు.

**NSD**

**------------------------------**

**PM-BILATERALS (RUSSIA,IRAN,UN)**

18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ముందు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిన్న న్యూఢిల్లీలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్స్‌లతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు.

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో జరిగిన సమావేశంలో రాజకీయాలు, వాణిజ్యం, రక్షణ, ఇంధన రంగం, అంతరిక్షం వంటి పలు రంగాలలో ద్వైపాక్షిక సహకార పురోగతిని ఇద్దరు నేతలు సమీక్షించారు. పశ్చిమాసియా, నల్లసముద్ర ప్రాంతాలలో నెలకొన్న ఉద్రిక్తతల గురించి చర్చించారు. వివాదాలను పరిష్కరించుకోవడానికి చర్చలు, దౌత్యమే సరైన మార్గమని మోదీ

మరోసారి స్పష్టం చేశారు. రష్యాలో జరిగే 24వ భారత్-రష్యా వార్షిక సదస్సు కోసం రష్యాను సందర్శించాల్సిందిగా పుతిన్ చేసిన ఆహ్వానాన్ని మోదీ అంగీకరించారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ.. పుతిన్‌కు తమిళ ప్రాచీన గ్రంథం తిరుక్కురల్ రష్యన్ అనువాదాన్ని బహుకరించారు.

**NSD**

------------------------------

**VP PM PUTIN THIRUKKURAL**

బ్రిక్స్ సదస్సు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు తమిళ సాంప్రదాయ గ్రంథం 'తిరుక్కురల్' రష్యన్ అనువాదాన్ని బహుకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అభినందించారు. ఇది దేశ నాగరికతా వారసత్వానికి అద్దం పడుతోందని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. భారతీయ సనాతన జ్ఞానం భాషలు, సరిహద్దులను దాటి విస్తరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తిరువళ్ళువర్ అందించిన సార్వత్రిక విజ్ఞానం ఎలాంటి సరిహద్దులు, సంస్కృతులకైనా అతీతంగా భారతదేశ శాశ్వత సందేశాన్ని ప్రపంచానికి చాటుతూనే ఉందని ఉపరాష్ట్రపతి కొనియాడారు.

**NSD**

------------------------------

**GOVT-AWAS YOJANA**

పట్టణ ప్రాంతాల్లో అందరికీ ఇల్లు లక్ష్యంతో ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0 కింద ప్రభుత్వం 18 లక్షల 77 వేల ఇళ్లను ఆమోదించింది. న్యూఢిల్లీలో గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి సతేంద్ర సింగ్ అధ్యక్షతన జరిగిన సెంట్రల్ శాంక్షనింగ్ అండ్ మానిటరింగ్ కమిటీ తొమ్మిదవ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో PMAY-U 2.0 కింద సుమారు 29 వేల అదనపు ఇళ్లను అస్సాం, బీహార్, గుజరాత్, తెలంగాణ, త్రిపుర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు ఆమోదించారు. అర్హులైన

లబ్ధిదారులందరికీ పథకం ఫలాలు అందేలా చూడాలని, PMAY-U 2.0 అమలు, పర్యవేక్షణ కోసం సమష్టిగా కృషి చేయాలని రాష్ట్రాలను సతేంద్ర సింగ్ కోరారు.

**NSD**

------------------------------

**PM-KMY- 7 YEARS WITH VC**

ప్రధాన మంత్రి కిసాన్ మాన్‌ధన్ యోజన నేటితో ఏడేళ్లు పూర్తి చేసుకుంది. చిన్న, సన్నకారు రైతులకు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో 2019లో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద అర్హులైన రైతులకు 60 ఏళ్ల వయస్సు తర్వాత నెలకు కనీసం మూడు వేల రూపాయల కనిష్ట పెన్షన్ లభిస్తుంది. వృద్ధాప్యంలో రైతులకు ఆర్థిక స్థిరత్వం, భద్రత కల్పించేందుకు ఈ పెన్షన్ పథకం రూపొందించబడింది. గత ఏడేళ్లలో చిన్న, సన్నకారు రైతులకు ఇది ఒక ముఖ్యమైన సామాజిక భద్రతా పథకంగా నిలిచింది. భవిష్యత్తు కోసం మరింత ఆర్థిక నమ్మకంతో ప్రణాళికలు వేసుకోవడానికి ఇది రైతన్నలకు ఎంతగానో సహాయపడుతోంది.

**NSD**

------------------------------

**ASSOCHAM-BRICS**

గ్లోబల్ సౌత్‌కు బలమైన గొంతుకగా ప్రపంచ సహకారానికి శక్తివంతమైన వేదికగా బ్రిక్స్ కూటమిని బలోపేతం చేయాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టిని అసోచామ్ అభినందించింది. అసోచామ్ అధ్యక్షుడు నిర్మల్ కె. మిండా మాట్లాడుతూ, బ్రిక్స్ సహకారాన్ని వ్యాపార ఫలితాలుగా మార్చాలన్న మోదీ దృక్పథం కీలకమని పేర్కొన్నారు. బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, స్టార్టప్ భాగస్వామ్యాలను చేయడం ద్వారా అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఆవిష్కరణలు, డిజిటల్ పరిష్కారాలు, మౌలిక సదుపాయాలు బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్ వంటి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల భారతీయ సంస్థలు ప్రపంచ స్థాయిలో ఎదగడానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు.

**NSD**

------------------------------

**BRICS SUMMIT-LEADERS ARRIVAL**

18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు పలు దేశాల విదేశాధినేతలు, ఉన్నతాధికారులు న్యూఢిల్లీకి చేరుకున్నారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో నిన్న రాత్రి నూఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే స్వాగతం పలికారు. సదస్సులో ఆఫ్రికన్ యూనియన్‌కు ప్రాతినిధ్యం వహించడానికి బురుండి అధ్యక్షుడు ఇవారిస్టే న్యూఢిల్లీకి వచ్చారు. ఆయనకు భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ స్వాగతం పలికారు. అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ బిన్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం భారత్ కు చేరుకున్నారు. విమానాశ్రయంలో వారికి విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ స్వాగతం పలికారు.

**NSD**

------------------------------

**EVE IMD WEATHER**

దేశంలోని పలు ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు, ఈదురుగాలులు ,ఉరుములతో కూడిన వాతావరణం నెలకొనే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో ఈరోజు భారీ వర్షాలు ఉరుములతో కూడిన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. దీనితో పాటు ఉత్తరాఖండ్, గుజరాత్, కొంకణ్, గోవా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని, ఒడిశా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాల్లో ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉండవచ్చని ఐఎండీ తెలిపింది. మరోవైపు, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, విదర్భ, బీహార్, రాజస్థాన్, అండమాన్ నికోబార్ దీవులలో రాబోయే రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

-----------------------------

**HOCKEY**

చైనాలోని మోకి వేదికగా జరుగుతున్న హాకీ జూనియర్ ఆసియా కప్ తొలి సెమీఫైనల్‌లో భారత మహిళల జట్టు ఈరోజు దక్షిణ కొరియాతో తలపడనుంది. భారత కాలమానం ప్రకారం ఈ ఉదయం 9 గంటల 15 నిమిషాలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. క్వార్టర్ ఫైనల్ లో పాకిస్థాన్‌పై 19-0 తేడాతో విజయం సాధించి భారత్ సెమీస్‌లోకి దూసుకెళ్లింది. మరో సెమీఫైనల్‌లో చైనా జపాన్‌తో తలపడనుంది.

**NSD**

-----------------------------

**BRICS Summit**

The 18th BRICS Summit is set to begin at Bharat Mandapam in New Delhi today. The two-day grand event will bring together eleven major emerging and developing economies, including Brazil, China, Egypt, Ethiopia, Indonesia, India, Iran, Russia, Saudi Arabia, South Africa, and the UAE. During the high-level event, leaders of the BRICS member countries are expected to discuss key issues, including global governance, multilateralism, trade and investment, technology, food and energy security, healthcare, disaster resilience, and critical supply chains. The Summit is being held under India's 2026 BRICS chairship, with the theme, "Building for Resilience, Innovation, Cooperation and Sustainability."

Several key world leaders will participate in the high-profile Summit. Prime Minister Narendra Modi will be joined by Russian President Vladimir Putin, Chinese President Xi Jinping, South African President Cyril Ramaphosa, Egyptian President Abdel Fattah El-Sisi, Indonesian President Prabowo Subianto and Iranian President Masoud Pezeshkian.

The Prime Minister is scheduled to hold a series of bilateral talks with BRICS leaders on the sidelines of the Summit today. These include meetings with Chinese President Xi Jinping, Crown Prince of Abu Dhabi Sheikh Khaled bin Mohamed bin Zayed Al Nahyan, Ethiopian Prime Minister Abiy Ahmed Ali, Malaysian Prime Minister Anwar Ibrahim and Vietnamese Prime Minister Le

Minh Hung.

**BISHAL** **EP-I**
**11.09.2026**
**FUR REV. INDIA-IRAN BILATERAL(UNSG ADDED)**

Prime Minister Narendra Modi has reiterated India’s consistent position that all issues must be resolved through dialogue and diplomacy. Mr Modi today held a bilateral meeting with Iranian President Masoud Pezeshkian on the sidelines of BRICS Summit 2026 in New Delhi. The two leaders exchanged views on recent developments in West Asia. During the meeting, Mr Modi underscored the need for continued efforts to ensure lasting peace and stability in the region, safeguarding freedom of navigation and commerce, and the safety and well-being of seafarers.

The Prime Minister also thanked Iran for its regular, high-level participation in BRICS-related meetings despite the challenging circumstances. He noted the potential for BRICS in building the spirit of resilience, innovation, cooperation and sustainability among countries in the Global South. Mr Modi also thanked President Pezeshkian for his participation in the Leaders’ Session of the BRICS Business Forum.

**The Prime Minister also held a bilateral meeting with UN Secretary-General António Guterres on the sidelines of the BRICS Summit 2026.**

**<><>BHANU/SUPARNA/2050HRS**

**BISHAL** **NP-I**
**11.09.2026**
**VP PM PUTIN THIRUKKURAL**

Vice President C P Radhakrishnan has hailed Prime Minister Narendra Modi for presenting the Russian translation of the Thirukkural, Tamil’s classic and timeless work of wisdom, to Russian President Vladimir Putin on the sidelines of the BRICS Summit. In a social media post, Mr Radhakrishnan called it a beautiful celebration of country's enduring civilisational heritage. He also expressed delight on country's timeless wisdom and rich heritage reaching across languages and borders. The Vice- President said that the universal wisdom of Thiruvalluvar continues to transcend languages, cultures and borders, carrying the timeless message of India to the world.

<><>BHANU/2117HRS

**SWATI MP-I 12.09.2026**

**PM-KMY- 7 YEARS WITH VC**

The Pradhan Mantri Kisan Maandhan Yojana (PM-KMY) has completed seven years today. The scheme was launched on this day in 2019 with the aim of providing social security to small and marginal farmers. Under the scheme, eligible landholding small and marginal farmers are assured a minimum monthly pension of three thousand rupees from the age of 60. The pension scheme is designed to provide greater financial stability and dignity to farmers during their old age, ensuring that their later years are marked by greater security and peace of mind. Over the past seven years, PM-KMY has emerged as an important social security measure for small and marginal farmers, helping them plan for their future with greater financial confidence. More from our correspondent:

**VC- SHIVANG**

***Since its launch, Pradhan Mantri Kisan Maandhan Yojana has emerged as an important pillar of social security for the farming community. Over these seven years, the scheme has steadily expanded its reach among farmers across the country. It reflects the government's continued commitment to ensuring that farmers can look towards their later years with greater financial security and dignity. By February 2026, over 24.96 lakh farmers have enrolled under the scheme across the country. Haryana state leads with around 5.75 lakh enrolments, followed by Bihar with over 3.46 lakh. Since 2019, more than five hundred forty crore rupees has been utilised to support the scheme's implementation and outreach, as of February 2026. Its reach reflects a growing awareness of the importance of social security among farming communities. From a social security measure introduced for farmers' old-age protection, the scheme has grown into a nationwide safety net. It brings the promise of financial security closer to millions who spend their working lives securing India's food security. SHIVANG MISRA, AKASHVANI NEWS, DELHI***

**<><><> SHIVANG/BHANU/0441 HRS**

**SWATI MP-I 12.09.2026**

**GOVT-AWAS YOJANA**

The Government has approved 18 lakh 77 thousand houses under the Pradhan Mantri Awas Yojana-Urban (PMAY-U) 2.0, giving further impetus to the implementation of the scheme and advancing the goal of Housing for All in urban areas. The decision was taken at the ninth meeting of the Central Sanctioning and Monitoring Committee, held in New Delhi on Thursday. The meeting was chaired by Secretary of the Department of Urban Development in the Ministry of Housing and Urban Affairs, Satendra Singh.

During the meeting, around 29 thousand additional houses were approved under the Beneficiary Led Construction and Affordable Housing in Partnership verticals of PMAY-U 2.0. The approvals cover six states — Assam, Bihar, Gujarat, Telangana, Tripura and Uttar Pradesh. Addressing the states, Mr Singh called for concerted efforts to ensure the timely and effective implementation and monitoring of PMAY-U 2.0, so that the benefits of the scheme reach all eligible beneficiaries. <><><>

**CB/SHIVANG/BHANU/0445 HRS**

**SWATI** **MP-I** **12.09.2026**

**HOCKEY**

In Hockey, Indian Women's Team will take on South Korea in the first semifinal of Junior Asia Cup at Moqi in China this morning. The match is scheduled to begin at 9:15 AM Indian Standard Time. Defending Champions India stormed into the last four with with a ruthless 19-nil demolition of Pakistan in their quarterfinal match. India topped Elite Pool A with an impressive unbeaten record, earning 10 points from three dominant victories and one hard-fought draw.

In the other semifinal, Hosts China will face Japan in the second semifinal at Moqi. China defeated Kazakhstan 4-Nil while Japan beat Bangladesh 2-Nil in quarterfinals to seal spot in the semi-finals.

Yesterday, Indian Men's Team booked a place in the final of Junior Asia Cup, defeating Malaysia 3-1 in the first semi-final. Indian Skipper Anmol Ekka scored two goals while Sukhvinder scored one goal. Five-time champions India had entered the last four in dominant fashion, defeating Chinese Taipei 15-nil in their final Pool A match. India will face South Korea in the final tomorrow. South Korea defeated Pakistan 4-1 last evening to reach the final.

<><><>

**NET/CB/0520 HRS**

**SWATI MP-I 12.09.2026**

**PM-BILATERALS (RUSSIA,IRAN,UN)**

Prime Minister Narendra Modi held bilateral meetings with Russian President Vladimir Putin, Iranian President Masoud Pezeshkian and UN Secretary-General António Guterres in New Delhi yesterday ahead of the 18th BRICS Summit.

During his meeting with President Vladimir Putin, the two leaders reviewed progress in India-Russia cooperation across a wide range of areas, including politics, trade and economy, defence, energy, space, skill mobility and people-to-people ties. Both sides also shared perspectives on key regional and global issues of mutual interest, including the conflicts in West Asia and the Black Sea region. Prime Minister Modi once again reiterated that dialogue and diplomacy was the way forward in resolving conflicts and India stood ready to assist in peace efforts. The two leaders agreed to remain engaged in an effort to strengthen further the Special and Privileged Strategic Partnership between the two countries.

President Putin invited Prime Minister to visit Russia for the 24th India-Russia Annual Summit. The Prime Minister accepted the invitation. The dates of the Summit will be decided as per mutual convenience.

Prime Minister Modi gifted Mr Putin a Russian translation of the Thirukkural, the ancient Tamil classic by poet-philosopher Thiruvalluvar, during their meeting. It has been published by the Central Institute of Classical Tamil.

President Putin arrived in the national capital in the early hours yesterday to attend the BRICS Summit.

In his meeting with Iranian President Masoud Pezeshkian, Prime Minister Modi discussed bilateral relations and recent developments in West Asia. Mr Modi reiterated India's consistent position that all issues must be resolved through dialogue and diplomacy. He stressed the need for continued efforts to ensure lasting peace and stability in the region, while also underlining the importance of safeguarding freedom of navigation and

commerce and ensuring the safety and well-being of seafarers.

The Prime Minister thanked Iran for its continued high-level participation in BRICS-related meetings and highlighted the grouping's potential to promote resilience, innovation, cooperation and sustainability among countries of the Global South.

Prime Minister Modi also met United Nations Secretary-General António Guterres. The two leaders discussed ongoing global conflicts, freedom of navigation, sustainable development, renewable energy, global food security and human-centric artificial intelligence. They also underlined the importance of strengthening multilateralism and reforming international institutions, including the United Nations Security Council, to reflect contemporary global realities. Mr Guterres congratulated Prime Minister Modi on India taking up the BRICS chairmanship for the fourth time. <><><>

**CB/RISHU/BHANU/0534 HRS**

**SWATI MP-I 12.09.2026**

**BRICS BUSINESS FORUM-LEADERS SESSION**

Prime Minister Narendra Modi has called for secure sea lanes, open supply routes and the safety of seafarers to sustain global trade. He also urged BRICS countries to work towards removing trade barriers and expanding opportunities for businesses. Mr Modi stated this while addressing Leaders' Session of BRICS Business Forum at Bharat mandapam in New Delhi last evening. The Prime Minister said, India was a strong advocate of freedom of navigation and the safety of seafarers, stressing that secure maritime routes were essential for the smooth movement of global trade.

**(S/B PM-SECURE SEA LANES)**

Amid rising trade barriers globally, Prime Minister Modi said India was seeking to build economic bridges. He said, India today offers a source of confidence for growth and stability. He called for Make in India, Innovate with India and Scale for the world. He said India has entered into Free Trade Agreements with nearly 40 countries since 2014, and stressed that its approach within BRICS was similarly focused on reducing barriers and expanding opportunities for businesses.

**(S/B PM-ECONOMIC BRIDGE)**

The Prime Minister also highlighted initiatives such as the BRICS Incubator Network, BRICS MSME Portal and BRICS Startup Innovation Fund,

aimed at connecting startups and small and medium enterprises with markets and finance. He called for greater exchanges of investment and talent among BRICS countries through these cooperation frameworks.

Prime Minister Modi described BRICS countries as emerging centres of global innovation and solutions, with new possibilities taking shape from grassroots initiatives to frontier technologies. He said BRICS countries now represent 50 per cent of the world’s population, 40 per cent of global GDP and more than 25 per cent of global trade. He said that while global GDP has grown by around 2.5 times over the past two decades, the combined GDP of BRICS countries has increased by around 4.5 times, indicating that the bloc’s economic strength has grown at nearly twice the pace of the world economy. PM Modi noted that BRICS is celebrating 20 years this year. The grouping, which began with four countries in 2006, has expanded into a family of 21 BRICS and partner countries.

Addressing the Forum, Russian President Vladimir Putin said, over the last five years, more than 40 per cent of the world's GDP has been produced by the BRICS countries. He said, BRICS countries account for more than half of the world's population and that is why, they have a great dynamic, vibrant, domestic markets.

Iranian President Masoud Pezeshkian suggested that one of the most important steps is to expand the use of national currencies in trade among the members. He said, this step must be accompanied by the establishment of the necessary instruments for managing currency risks and reciprocal settlements.

South African President Cyril Ramaphosa said, Global South must lead in manufacturing, Technology and value creation. He also raised concern over unilateral sanctions.

Iranian President Masoud Pezeshkian suggested that one of the most important steps is to expand the use of national currencies in trade among the members. He said, this step must be accompanied by the establishment of the necessary instruments for managing currency risks and reciprocal settlements.

Brazilian Minister of Foreign Affairs Mauro Vieira said that, with its recent expansion, BRICS has consolidated itself as a platform connecting some of the world’s most dynamic and prosperous economies. He said that at a time when the global economy is facing threats from protectionism, economic coercion and unilateral sanctions, bringing productive sectors closer together is more relevant than ever.

In his address, Commerce and Industry Minister Piyush Goyal said, during India's chairship, BRICS has been driven by a clear purpose — to achieve more balanced trade among member nations and explore the expansion of trade in services across the bloc. Mr Goyal said that, under the visionary leadership of Prime Minister Narendra Modi, India remains committed to ensuring that this cooperation reaches those who form the backbone of BRICS economies. He said the cooperation must benefit farmers, empower women in business and beyond, and provide greater opportunities for wealth creation and prosperity to young entrepreneurs and micro, small and medium enterprises. Mr Goyal said that, with the participation of more than two thousand business leaders and delegates from member and partner countries, this is the largest BRICS Business Forum ever held. He said the Forum has taken up key issues, including non-tariff barriers affecting global value chains, agriculture and agri-technology, trade in services, women-led enterprises and the digital economy. <><><>

**CB/ANUPAM/ANAND/0554**

**SWATI MP-I 12.09.2026**

**ASSOCHAM-BRICS**

The Associated Chambers of Commerce and Industry of India (ASSOCHAM) has hailed Prime Minister Narendra Modi's vision for strengthening BRICS as a powerful platform for global cooperation and a stronger voice for the Global South. President of ASSOCHAM Nirmal K Minda said, the Prime Minister's vision of transforming BRICS cooperation into concrete business outcomes is highly significant. He added that deepening trade, investment, technology, start-up and business partnerships among BRICS economies can unlock enormous opportunities and create new avenues for inclusive and sustainable growth. Mr Minda said, the emphasis on innovation, digital solutions, infrastructure, strategic technologies and initiatives such as the BRICS Startup Innovation Fund can further strengthen collaboration and enable Indian enterprises to scale globally. <><><>

**CB/SHIVANG/BHANU/0557 HRS**

**BISHAL EP-I 11.09.2026**

**EVE IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange colour warning for heavy rainfall accompanied by thundersquall for Coastal Andhra Pradesh tomorrow. Heavy rainfall is also expected over Uttarakhand, Andhra Pradesh, Gujarat, Konkan, Goa, Madhya Pradesh, Maharashtra, and Chhattisgarh tomorrow. Similar weather conditions are expected over Odisha, Telangana, West Bengal and parts of North East India.

The Met Department predicted thunderstorm and lightning conditions over Tamil Nadu, Puducherry, Karaikal, Vidarbha, Bihar, Rajasthan, and Andaman and Nicobar Islands, during the next two days. Furthermore, hot and humid weather conditions are expected over Kerala and Mahe tomorrow.

Meanwhile, parts of Delhi witnessed heavy rainfall today. The IMD said that one or two spells of light rainfall accompanied by thunderstorm and lightning at many places of the National Capital during early morning tomorrow. According to the Weather Agency, the maximum temperature in Delhi will remain around 30 to 32 degrees Celsius while the minimum temperature will hover around 24 to 26 degrees Celsius tomorrow.

**<><>SAMARTH/BHANU/1928 HRS**